క్లుప్తంగా

నేడు అనుముల మండల సర్వసభ్య సమావేశం

హాలియా: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అనుముల మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీతో పాటు జెడ్పీటీసీ, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికతో హాజరు కావాలని కోరారు.

రేపు డిండి మండలంలో..

డిండి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాధవరం సునీత అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ డ్యానియల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు వివిధ శాఖల అధికారులు తమ నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని అన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా దుర్గయ్య



దుర్గయ్యకు నియామక పత్రం అందజేస్తున్న జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ టౌన్: బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎర్రబెల్లి దుర్గయ్యను నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆయనకు సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మిర్యాలగూడలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడతానని అన్నారు. ఆయన వెంట బంటు వెంకటేశ్వర్లు, కుమ్మరికుంట్ల సుధాకర్, మహేష్, రాంబాబు యాదవ్ తదితరులున్నారు.

యాదగిరిని పరామర్శించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా: ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి మాతృమూర్తి చిట్టిపోలు రాములమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం హాలియా పట్టణంలో యాదగిరి నివాసానికి వెళ్లి ఆయనతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిట్టిపోలు రాములమ్మ చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, మాజీ కోఆపరేటివ్ సభ్యుడు నాగేండ్ల కష్టారెడ్డి, చింతలూరి రవి, శ్రీనాధు, లింగస్వామి, కోటేష్, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, కోటయ్య తదితరులు ఉన్నారు.

చైతన్య నగర్‌లో అయ్యప్ప పూజ



అయ్యప్ప పూజలో పాల్గొన్న మాలధారులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని చైతన్య నగర్‌లో అయ్యప్ప పూజలను యాదిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణేష్ పూజ, కుమారస్వామి పూజ అనంతరం అయ్యప్ప పూజను పులిమేడు ఆశ్రమం పీఠాధిపతి దేశిడి శేఖర్‌రెడ్డి వేద మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, యాదిరెడ్డి, దేశిడి కిశోర్‌రెడ్డి, అనంతసాయి, దేవేందర్‌రెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, చీట్ల శ్రీనివాస్, రంగారావు, రాజా, రాము, అంజనేయులు, శివకోటి శివ, నరేష్, శివ తదితరులున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు



మెటిల్డా స్కూల్ వద్ద కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో కోదాడ–జడ్చర్ల రహదారి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎలాంటి రక్షణ కంచెలు లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. దేవరకొండ రోడ్డులోని మెటిల్డా స్కూల్ ప్రహరీ గోడ వద్ద ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ ఎన్నికలపై ఆశావహుల దృష్టి

- గ్రామాల్లో సేవా కార్యక్రమాలు
- ఓటర్లను ఆకట్టుకునేందుకు పాట్లు



తిరుమలగిరి ప్రధాన సెంటర్‌లో ఆశావహులు ఏర్పాటు చేసిన పూలే, అంబేద్కర్ విగ్రహాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు గ్రామాల్లో కొంతకాలంగా ఓటర్లను ఆకట్టుకొనే పనిలో పడ్డారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు సేవా కార్యక్రమాలు మొదలుపెట్టారు. ఉచితంగా సేవలు అందిస్తూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నంలో ఉన్నారు. రెండు నెలల్లో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం పూర్తికానుండటంతో ఆశావహులు తాము ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు సంకేతాలిస్తున్నారు. ప్రజలు అడగకున్నా వారి అవసరాలు గుర్తించి సేవా కార్యక్రమాలు మొదలుపెడుతున్నారు. తిరుమలగిరి మండల కేంద్రం కావడంతో ఎంపీపీ, జెడ్పీటీసీతో పదవులతో సమానంగా సర్పంచులకు ప్రొటోకాల్ ఉంటుందని ఇక్కడ నుంచి సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

ఉచిత సేవలు..

తిరుమలగిరి గ్రామ పంచాయతీలో పోటీ చేసేందుకు పలువురు నాయకులు ఆసక్తి కనబర్చుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ రిజర్వేషన్ జనరల్ కావడంతో మరలా కూడా జనరల్ రిజర్వేషనే అవుతుందనే నమ్మకంతో అన్ని కులాల నాయకులు పోటీ పడుతున్నారు. ఈసారి ఏలాగైనా సర్పంచ్ కావాలనే పట్టుదలతో ఉన్న ఓ నాయకుడు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో అంబేద్కర్, పూలే విగ్రహాలను నెలకొల్పగా.. మరో నాయకుడు కూడా ఎంపీడీవో కార్యాలయం వద్ద అంబేద్కర్, జగ్జీవన్‌రావు విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీరిలో ఒకరు గ్రామంలో ఎవరు మరణించినా, అనారోగ్యం బారిన పడినా వారి కుటుంబాలకు రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నారు. దీనికి గ్రామస్తుల నుంచి స్పందన వస్తుండడంతో నెల రోజుల నుంచి మూడో నాయకుడు కూడా ఆయన బాటలోనే మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తుండటం గమనార్హం.

ఎన్నికలు ఎప్పుడైనా సిద్ధంగా..

మొదటగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జనవరిలో జరుగుతాయనే ఊహాగానాలతో గత కొన్ని నెలల నుంచే గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. రెండు, మూడు నెలల్లోనే పార్లమెంట్ ఎన్నికలు రానుండటంతో పార్లమెంట్ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో సర్పంచ్ పదవి ఆశిస్తున్న ఆశావహులు జనాలకు దగ్గరయ్యేందుకు మహిళలకు కోలాటాలను నేర్పిస్తూ, విందులు ఏర్పాటు చేస్తూ మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. పురుషులకు కూడా దావత్‌లు ఏర్పాటు చేస్తుండటంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.

ప్రభాకర్‌రావు మృతి తీరని లోటు



ప్రభాకర్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ తహసీల్దార్ మచ్చ ప్రభాకర్‌రావు మృతి పద్మశాలి సమాజానికి తీరని లోటని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్, మిర్యాలగూడ బీసీ జేఏసీ నాయకుడు మారం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్రభాకర్‌రావు చిత్రపటానికి పద్మశాలీలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేపట్టిన ప్రభాకర్‌రావు గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పున్నా రాములు, నాయకులు తిరందాసు విష్ణు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పాలగాని వెంకటేష్‌గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌గౌడ్, సంఘం సీనియర్ నేత సరికొండ రుషికేశ్వర్‌రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

సరిపడా బస్సులు నడపాలి

డిండి: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఏబీవీపీ డిండి పట్టణ కార్యదర్శి గొర్రె కార్తీక్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభించినప్పటి నుంచి బస్సులు సరిపోక పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థులకు సరిపడా బస్సులు నడిపించాలన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

మాడుగులపల్లి: మండలంలోని కుక్కడం గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డితో కలిసి ఆదివారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను స్థానిక సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులకు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వర్షిత హాస్పిటల్ ఇన్‌చార్జి రాంబాబు, వార్డు సభ్యులు షబ్బీర్ అలీ, బందెల సైదులు, నకిరేకంటి రాబర్ట్, బొంగరాల మల్లయ్య, అమరారపు తిరుమలేష్, క్రీడా పోటీల నిర్వాహకులు పోతెపాక సాయి, వంటిపాక మణి, బొంగరాల ఉదయ్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



గాత్‌తండాలో అవగాహన కల్పిస్తున్న క్రాంతి కుమార్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సమాచార హక్కు చట్టం ప్రజావేదుల న్యాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నెకంటి క్రాంతి కుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలంలోని ఎర్రచెరువు తండా, నెల్లికల్లు గ్రామాల్లో గిరిజన ప్రజలకు చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్, కంచర్ల వెంకటేశ్వర్లు, దాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గోరంట్ల శివరాంప్రసాద్, రావుల శ్రీనివాస్, భద్రి, సర్పంచ్ రాంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



మిర్యాలగూడ టౌన్: హనుమాన్‌పేటలో అక్షింతలు పంపిణీ చేస్తున్న స్థానికులు



నాగార్జునసాగర్: జానారెడ్డి, జయవీర్‌రెడ్డికి అయోధ్య అక్షింతలను అందజేసిన భక్తులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని హనుమాన్‌పేటలో ఆదివారం అయోధ్య రామమందిరం అక్షింతలను స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం ఆధ్వర్యంలో పలువురు దంపతులు గడప గడపకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ఈ నెల 22వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అయోధ్యలో రామమందిరం ప్రారంభించుకోవడం శుభ సూచికమని అన్నారు. ఆ రోజు ప్రతిఒక్కరూ తమ ఇంట్లో దీపాలు వెలిగించాలని సూచించారు. కార్యక్రమంలో రామాలయ దేవస్థాన కమిటీ కూరపాటి సాంబశివరావు, తొండ బాబు, గార్లపాటి శ్రీను, కుప్పాల శ్రీనివాసరావు, చిలుకూరి శ్రీనివాస్, చిలుకూరి శ్యాం, జి.శ్రీనివాస్, సీతమ్మ, పెండ్యాల పద్మావతి, లక్ష్మి, రజిత, జాహ్నవి, శ్రీను, శివప్రసాద్, వెంకన్న, శివప్రసాద్, గిరి, వంశీ, వెంకన్న, యాదయ్య, కొంగరి కిరణ్, మహేష్, స్నేహ, కోమలి, సునిత, జనార్దన్ తదితరులున్నారు.

మాడుగులపల్లిలో..



మాడుగులపల్లి: ఇసుకబావిగూడెంలో అయోధ్య అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

మాడుగులపల్లి: మండలంలోని ఇసుకబావిగూడెం గ్రామంలో ఆదివారం ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు గ్రామస్తులు స్థానిక రామాలయంలో పూజలు చేశారు. అనంతరం భజనలు, కోలాటాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఉండడంతో ఇంట్లో దీపం వెలిగించి, అక్షింతలను దేవుడి వద్ద ఉంచి కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందమ్మ, ఉప సర్పంచ్ మంజుల, పాలుట్ల బాబయ్య, మొల్లాల కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, అప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అక్షింతలు అందజేత

నాగార్జునసాగర్: ఇంటింటికీ అయోధ్య రామమందిరం అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డికి అందజేశారు. అక్షింతలతో వచ్చిన భక్తులకు శాలువాలు కప్పి సన్మానించారు.

సీపీఐ కార్యాలయానికి స్థలం ఇప్పించాలని వినతి

మిర్యాలగూడ: పట్టణంలో సీపీఐ కార్యాలయానికి ప్రభుత్వ స్థలం ఇప్పించాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్వార్టర్స్‌లో గత 50, 60 సంవత్సరాల నుంచి నివాసముంటున్న వారికి క్వార్టర్స్ పర్మినెంట్ చేయాలని కోరారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీకి సీట్లు కేటాయించాలని అన్నారు. దామరచర్లలో పోడు భూములు, పార్ట్–బీలో సర్వే నంబర్ 148లో మూడుసార్లు ప్రభుత్వం సర్వే చేయించి రైతులకు పట్టాలు ఇవ్వకుండా నిరాకరించదన్నారు. ప్రభుత్వ భూమిలో తాతల తండ్రుల నుంచి భూమిని సాగు చేసుకుని జీవిస్తున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ సయీద్, గువ్వల అంజమ్మ, వెంకన్న, రాములమ్మ, పద్మ, దుర్గయ్య, షమీం, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ధనమల్లయ్యకు పరామర్శ

మిర్యాలగూడ: అనారోగ్యంతో బాధపడుతున్న మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గార్లపాటి ధనమల్లయ్యను ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఆయన ఇంటి వద్ద బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, నాయకులు నాగెండ్ల కృష్ణారెడ్డి, శ్రీనాథ్, శ్రీధర్‌రెడ్డి, కోడుమూరి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గార్లపాటి ధనమల్లయ్యను పరామర్శిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

తహసీల్దార్ కార్యాలయానికి బోర్డు లేదాయె



బోర్డు లేని తహసీల్దార్ కార్యాలయం

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని పట్టు పరిశ్రమ కేంద్రంలో ఏర్పాటు చేసిన తహసీల్దార్ కార్యాలయానికి కనీసం కార్యాలయ బోర్డు లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయాన్ని గుర్తించే క్రమంలో తికమకపడాల్సి వస్తుందని వాపోతున్నారు. బోర్డు విరిగిపోవడంతో దానిని పక్కకు పడేయడంతో కనీసం తాత్కాలికంగా అయినా అధికారులు కార్యాలయ పేరును సూచిస్తూ బోర్డును ఏర్పాటు చేయలేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే రైతులు, విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.

అన్ని గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులను నిలబెడతాం

చండూరు: రాబోయే ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో తమ పార్టీ తరఫున సర్పంచు అభ్యర్థులను బరిలో నిలుపుతామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజారావు పిలుపునిచ్చారు. ఆదివారం మునుగోడు నియోజకవర్గ సమీక్ష సమావేశం చండూరులో జరిగింది. ఈ సమావేశంలో రాజారావు పాల్గొని మాట్లాడుతూ బీఎస్పీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మునుగోడు అసెంబ్లీ అధ్యక్షుడు గండు నాగేంద్రబాబు, మండల అధ్యక్షుడు నేర్లప్రభుదాస్, అసెంబ్లీ కార్యదర్శి అన్నెపాక శంకర్, పల్లేటి వినోద్‌కుమార్, శివాజీ, గ్యార వెంకటేశం, సామ్రాట్ కిరణ్, కదారి సైదులుయాదవ్, చిలక రాజు, శివ చంద్రశేఖర్, బుషిపాక మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ విష్ణు సేవలు మరువలేనివి

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



కుర్ర విష్ణు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి తదితరులు

మిర్యాలగూడ: పట్టణాభివృద్ధికి మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు చేసిన సేవలు మరువలేనివని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు టీఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కుర్ర విష్ణు సంతాప సభలో ఆయన పాల్గొని విష్ణు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మిర్యాలగూడ అభివృద్ధికి కుర్ర విష్ణు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో విష్ణు నిబద్ధతతో పనిచేశారని అన్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ సీడీ.రవికుమార్, నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, మోసిన్‌అలీ, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తా



సరికొండ రామకృష్ణంరాజును సన్మానిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తదితరులు

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్: బీసీల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సరికొండ రామకృష్ణంరాజు సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎవరు ఏ పదవిలో ఉన్నా కూడా సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు బీసీ రిజర్వేషన్ విషయంపై సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సరికొండ రామకృష్ణంరాజు మాట్లాడుతూ.. బీసీ సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు రామకృష్ణంరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, రవినాయక్, రుణాల్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నేత పెద్ది శ్రీనివాస్‌గౌడ్, రాపోలు పరమేష్, మారం శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సైదులు, మహేష్, సరికొండ రుషికేశ్వర్‌రాజు, ప్రీతం రాజు, చొగాని వెంకన్న తదితరులున్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం..

దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో నార్కట్‌పల్లి– అద్దంకి రహదారి వెంట వెలసిన గుంటూరు మైసమ్మతల్లి ఆలయం వద్ద కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్యయాదవ్ సుమారు రూ.లక్షతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైసమ్మతల్లి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, సర్పంచ్ పరంగి రాంబాబు, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కొమ్ము దాసు, గాలం వెంకన్నయాదవ్, పాపయ్య, ఖాదర్, జాని, మాలునాయక్, వెంకట్‌రెడ్డి, అంజయ్య, రమేష్, శ్రీను, కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి..

ప్రతిభా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ నైపుణ్యాన్ని చాటాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బకల్‌వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ స్వయంపాకుల విశ్వనాథ వరప్రసాద్, ఎంఈఓలు బాలాజీనాయక్, బాలునాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మనాయక్, నాయకులు స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మిర్యాలగూడ అర్బన్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కేఎన్ఎం డిగ్రీ కాలేజ్ 1994-97 బ్యాచ్

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 1994–97 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సీనియర్ అధ్యాపకుడు ఈ. రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు కంచర్ల యాదగిరిరెడ్డి, కోటేశ్వర్‌రావు, పి. ప్రభాకర్‌రావు, పి. రాజేశ్వరి, బక్కా శ్రీనివాసచారి, ఎస్. చంద్రయ్య, చెన్నా శ్రీనివాస్, లక్ష్మీనారయణ, నర్సిరెడ్డి, రంగనాథ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నర్సింగ్ కోటయ్య, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగామోత్కూర్ జెడ్పీహెచ్ఎస్‌లో..



మాడుగులపల్లి: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

మాడుగులపల్లి: మండలంలోని ఆగామోత్కూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1972–73 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. చాలా ఏళ్ల తరువాత నాటి మిత్రులంతా ఒక చోట కలిసి యోగక్షేమాలను పంచుకున్నారు. పాఠశాలలోని జ్ఞాపకాలను, ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సొంత ఖర్చులతో పాఠశాలలోని నీటి ట్యాంకుకు రంగులు వేయించి, నల్లాలు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అఫ్జల్, మిరియాల మధుసూదన్, గజ్జి మోహన్, సుధాకర్, కట్టా కృష్ణారెడ్డి, జక్కుల జోజి, యన్న సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సినీ నటి శ్యామలకు సాయం

నకిరేకల్ : సినీ నటి పావలా శ్యామలకు నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పావలా శ్యామల ఉంటున్నారు. 30 ఏళ్ల సినీ జీవితంలో 3వేలకు పైగా నాటకాలు, 350 పైగా సినిమాల్లో ఆమె నటించింది. నేడు పేదరికానికితోడు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతోంది. తనకు బిడ్డ ఉన్నా కాలు విరిగి మంచానికి పరిమితమైంది. అటు వైద్యానికి డబ్బులు లేక పేదరికంతో కడుపు నింపుకోవడమే కష్టంగా జీవనం గడుపుతోంది. విషయం తెలుసుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం ఆమె దగ్గరకు వెళ్లి రూ.20,200 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సన్మానం



హనుమంతును సన్మానిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

చింతపల్లి: మండలంలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో గల భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. దీంతో ఆదివారం కళాశాలలో ఆయనను విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.